ప్రజాశక్తి

శనివారం 4 మే 2024 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల







మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

బ్యాంకు ఖాతాల్లో..

పింఛన్లు వేయడం దుర్మార్గం

- ఏప్రిల్ నుంచి రూ.4 వేలు ఇంటికే పంపిస్తా..
- వెలిగొండ పరిధిలోకి పొదిలి మండలాన్ని చేరుస్తా..
- బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-పొదిలి

'తాను ఏప్రిల్ నుంచి రూ.4 వేలు పింఛన్ ఇస్తానని, ఆయన 2028కి 250 రూపాయలు పెంచుతారని చెబుతుంటే ఎవరు పేదల పెన్నిదో అర్థం చేసుకోవాలన్నారు. గత నెలలో సచివాలయంలో ఉన్న లక్షా 40 వేల మంది ఉద్యోగులు ఒక్కొక్కరు 40 మందికి పింఛన్ ఇంటి వద్దనే ఇచ్చే అవకాశం ఉన్నా.. వారిని ఉపయోగించకుండా ఈ నెలలో బ్యాంకు ఖాతాలో వేయడం దుర్మార్గం' అని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర అభివద్ధికి దోపిడీ చేసే స్మగ్లర్లు కావాలో, అభివద్ధి చేసే నాయకులు కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన పొదిలిలోని చిన్న బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సారి ▶ 2లో

కనిగిరి అభివృద్ధిపై ప్రస్తావనేదీ.?



మాట్లాడుతున్న సిఎం జగన్



జగన్ సభకు హాజరైన జనం

- చంద్రబాబుపై విమర్శలకే పరిమితమైన ముఖ్యమంత్రి జగన్ ప్రసంగం
- బాబును నమ్మి.. మోసపోవద్దని వ్యాఖ్యలు

ప్రజాశక్తి-కనిగిరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కనిగిరి నియోజకవర్గానికి శుక్రవారం విచ్చేశారు. కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ చర్చి సెంటర్‌లో బహిరంగ సభలో మాట్లాడారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన విషయాలను ఆయన ఎక్కడా ప్రస్తావించలేదు. చంద్రబాబుపైన విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యతమిచ్చారు. చంద్రబాబు మాయమాటలతో అధికారంలోకి రావాలని సాధ్యం కాని హామీలను ఇస్తున్నారని.. మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ చర్చి సెంటర్లో శుక్రవారం సాయంత్రం సిఎం ఎన్నికల ప్రచార బహిరంగ సభ జరిగింది. సభనుద్దేశించి సిఎం జగన్ మాట్లాడుతూ పది రోజుల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగనుందని, మీ బిడ్డ జగన్‌ను ఆదరించి అధికారం కట్టబెట్టాలని కోరారు. తాను అధికారంలో ఉంటేనే బటన్ నొక్కుడు పథకాల అమలు జరుగుతుందని, చంద్రబాబుకి ఓటు వేస్తే పథకాలు అమలు జరగవని తెలిపారు. 14 సంవత్సరాల పాటు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశానని చెప్పుకునే చంద్రబాబు ఇచ్చిన ఏ హామీని అయినా అమలు చేశారా? అని ప్రజలను అడిగారు. దద్దాల నారాయణ నా తమ్ముడు లాంటివాడని, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంత మంచి వాడో నాకే తెలుసని చెప్పారు. సీఎం ప్రసంగం జరుగుతుండగానే ▶ 2లో



'భారత్ బచావో' ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

'ఇండియా వేదిక' అభ్యర్థులను గెలిపించండి..

- మతోన్మాద బిజెపి, దాని మద్దతు పార్టీలను ఓడించాలి
- భారత్ బచావో పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రజాస్వామిక మేనిఫెస్టో ప్రకటించిన ఇండియా వేదిక అభ్యర్థులను ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని, ఆంధ్రప్రదేశ్‌ను దగా చేసిన మోడీ బిజెపి, ఆ పార్టీ ప్రత్యక్ష, పరోక్ష మిత్రులుగా ఉన్న టిడిపి, జనసేన, వైసిపిలను తిరస్కరించాలని భారత్ బచావో కమిటి సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో భారత్ బచావో జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, రాష్ట్ర చైర్మన్ చిగురుపాటి భాస్కరరావు, రాష్ట్ర వైస్ చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చెల్లి రత్నశ్రీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా నవజ్యోతి, యువజన విభాగం కార్యదర్శి అందే శ్యామ్, సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు చుండూరి రంగరావు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో దేశంలో అనేక వ్యవస్థలు దెబ్బతిన్నాయని చెప్పారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం జరిగిందన్నారు. భారత సమాజాన్ని విధ్వంసం చేయాలనే ఆలోచనతోనే బిజెపి పనిచేస్తుందన్నారు. కమ్యూనిస్టులు, ముస్లిములను దేశంలో శత్రువులుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నాశనం చేసి, వారిష్టానికి రాజ్యాంగంలో మార్పులు, చేర్పులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం స్వాతంత్ర పోరాట మూలాలు లేని పార్టీ బిజెపి అని వివరించారు. ఆంధ్రరాష్ట్రానికి ఆ పార్టీ తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని తిరుపతిలో హామీ ఇచ్చి మాట తప్పిన ఘనత మోడీకి దక్కుందన్నారు. ఎంతో మంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును కారుచౌకగా కార్పొరేట్‌లకు అమ్మేందుకు సిద్ధమైందన్నారు. కేజీ బేసిన్ గ్యాస్‌ను దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు పెరిగాయని చెప్పారు. హిట్లర్ పాలనను తలపించేలా మోడీ పాలన ఉందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు ▶ 2లో



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్

▲ 8లో

రాయలసీమ కన్నా..

పశ్చిమ ప్రకాశంలోనే వెనుకబాటు..





ముత్తుముల, మాగుంటకు ఓటేయాలంటున్న పవన్, పవన్‌కళ్యాణ్ సభకు విచ్చేసిన జనం

- అభివృద్ధి బాధ్యత నాది..
- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి-గిద్దలూరు

అందరూ వెనుకబడిన ప్రాంతం అంటే రాయలసీమ అని చెప్తారని, కానీ నిజానికి వాటి కన్నా వెనుకబడిన ప్రాంతాలు పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఉన్న నియోజకవర్గాలని జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం గిద్దలూరు పట్టణంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయభేరి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం అభివద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. వారిని గెలిపిస్తే తాను బాధ్యత తీసుకుని నియోజకవర్గాన్ని అభివద్ధి చేయిస్తానని హామీ ఇచ్చారు. గుండ్లమోటు, తెలుగు గంగ కాలువ అనుసంధానం చేయడం, అసంపూర్తిగా ఉన్న వెలిగొండ ద్వారా పశ్చిమ ప్రాంతానికి నీరందించడం, నల్లమల అడవుల ద్వారా టూరిజం హబ్ నిర్మించడం, పశ్చిమ ప్రాంతం నుండి వలసలు లేకుండా చూస్తామని చెప్పారు. ఇంకోసారి ప్రజలు వైసీపీ ఎమ్మెల్యేలను అందలం ఎక్కిస్తే భవిష్యత్‌ను చంపేసినట్లేనని పేర్కొన్నారు. అందరూ ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి రానున్న ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి బెల్లంకొండ సాయి బాబు, కుప్ప రంగసాయి పాల్గొన్నారు.

యరజర్లలో బాలినేని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాలినేని శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరిగి గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఒంగోలు నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరిగిందని చెప్పారు. నవరత్న పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. సచివాలయ, వాలంటీరు వ్యవస్థల ద్వారా ఇళ్ల వద్దకే ప్రజలకు పథకాలు చేరాయని చెప్పారు. ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకు వచ్చి పాలన చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకొని సంక్షేమ పథకాలు కొనసాగేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చుండూరి రవిబాబు, పల్లపోతు మల్లికార్జున, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

గజవాహనం బహూకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం రామతీర్ధంలోని కోదండ రామస్వామి ఆలయానికి సుదర్శన గ్రానైట్స్ అధినేత, రామతీర్థం ఆర్యవైశ్య నిత్య అన్నదాన సమాజం అధ్యక్షుడు నూనె వెంకటసుబ్రహ్మణ్యం గజవాహనం బహూకరించారు. ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గజవాహనాన్ని అందజేశారు. గజవాహనంపై ఆలయ విగ్రహాలు దర్శనమిచ్చాయి. ఈ సంధర్భంగా చక్రస్నానం, పుష్పయాగం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన గ్రానైట్స్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, నూనె వంశీకృష్ణ, నూనె అనుదీప్, కొంకిమళ్ళ చంద్రమౌళి, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీ నారాయణ, ఆలయ ధర్మకర్త వరప్రసాదరావు దంపతులు, కొండవేటి వడ్డికాసులు, కోటా బాలకృష్ణ, కొలిపర్తి సుందరం,గ్రంధి కాశీ,చాట్ల శ్రీను, చీమకుర్తి వాసవీ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధిపై ప్రస్తావనేదీ?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు సభా ప్రాంగణం నుంచి వెళ్లిపోతూ ఉండటం జరిగింది. సెయింట్ జోసెఫ్ స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ వద్ద వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు సీఎం జగన్‌కు స్వాగతం పలికారు. అక్కడ నుంచి సీఎం పామూరు బస్టాండ్‌లోని బహిరంగ సభ వేదిక వద్దకు రోడ్డుమార్గంలో చేరుకున్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, కనిగిరి జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాల్లో పింఛన్లు వేయడం దుర్మార్గం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, ఒక సైకో బారి నుండి రాష్ట్రాన్ని కాపాడాలని కోరారు. 'రాజకీయాలు ఎంత చౌకబారు అయిపోయాయంటే.. మొన్నటివరకు గిద్దలూరులో ఒక ఎమ్మెల్యే ఉండేవాడు, అక్కడ అప్రతిష్ట పాలయ్యాడు. ఛీ పో అన్నారు అక్కడ వాళు .. ఇక్కడ ఒక ఎమ్మెల్యే ఉన్నాడు. ఆయన ఇక్కడ పెద్ద ఎత్తున దోచేశాడు. ఈ నియోజకవర్గంలో ఇక్కడ మీరు ఛీ కొట్టారు. ఆయనను ఎత్తుకెళ్లి గిద్దలూరులో పడేశారు. అక్కడ పనికి రాని నేత ఇక్కడ పనిమంతుడు ఎలా అవుతాడు? ఇక్కడ చెత్త అక్కడ బంగారం అవుతుందా?' అని ప్రశ్నించారు. ఇది మిమ్మల్ని మోసం చేయడం అవునా.. కాదా.? తెలుసుకోవాలన్నారు. ఇక్కడ ఒక ఎంపీ అభ్యర్థిని తీసుకొచ్చారని, 40 సంవత్సరాలు ఈ ప్రాంతానికి సేవ చేసిన మాగుంటను కాదని తిరుపతి నుంచి ఎర్రచందనం స్మగ్లర్‌ను తీసుకొచ్చారని చెప్పారు. . వెలిగొండ ప్రాజెక్టును సిఎం జగన్ నీళ్లు లేకుండానే రిబ్బన్ కట్ చేశారని, డ్రామాల రాయుడు డ్రామా నాటకాలు వేస్తున్నాడని ఎద్దేవా చేశారు. తానే వెలిగొండ పూర్తిచేసి పొదిలి మండలాన్ని కూడా సాగునీటి ఆయకట్టులో చేరుస్తానన్నారు. పక్కనే మూతపడ్డ దొనకొండ పారిశ్రామికవాడను తెరిపించి ఉపాధి అవకాశాలు పెంచుతానని హామీ ఇచ్చారు. రామాయపట్నం పోర్టు అభివద్ధి కోసం అప్పట్లో కషి చేశానన్నారు. అన్ని విధాల వెనుకబడ్డ ఈ జిల్లాకు న్యాయం జరగాలంటే ఈ పొదిలికి న్యాయం జరగాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ రాక్షస పాలన అంతం కోసమే పవన్ కళ్యాణ్‌తో కలిసి బిజెపితో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి..

(మొదటిపేజీ తరువాయి)

సామాన్యులకు అందుబాటులో లేవని చెప్పారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. బిజెపి ఫాసిస్టు మతోన్మాద శక్తులనుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బిజెపిని బలపరుస్తూ, రాష్ట్రంలో రెండో బిజెపిగా వ్యవహరిస్తున్న బాబు, జగన్, పవన్‌లకు తగిన గుణరం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదిక నుంచి పోటిచేస్తున్న కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇతర అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా భారత్ బచావో ఆంధ్రప్రదేశ్ కమిటీ ఎన్నికల్లో భాగంగా ప్రచురించిన కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

CHANGE OF SURNAME

I, PATHIPATII PADMAVATHI (Old Name) W/o **PATHIPATI ADINARAYANA MURTHY** Resident of H.No. 40-9-6, kammapalem 4th lane Ongole Prakasam District, PIN-523001, Andhra Pradesh, INDIA, I have changed my surname to **PATHIPATI PADMAVATHI** (New Name) W/o **PATHIPATI ADINARAYANA MURTHY** Hence forth i will be known as **PATHIPATI PADMAVATHI** (New Name). This is for all records

In The Court of ADDL Senior Civil Judge, Baptla.

I.A.No :39/24/
I.A.No:237/2023.
I.A.No:40/24/
I.A.No:238/2023.
I.A.No:239/2023.
O.S.No:156/2015.

Btween:
Damineni Satyavathi W/o Dilip Kumar, R/o Flot No:104, Udyoga Nagar, S. V.N. Colony 4th Line Extension, Guntur, Guntur Mandal, Guntur Distict.
.....Petioner/Plaintiff.

And

R1,) Nallamothu Siva Rama Prasad (died)
R2,) Nallamothu Ramakrishna,S/o RamaMurthy,R/o Kakumanu,Kakumanu Mandal,Guntur Distict.
R3,) Nallamotu Ramamurthy Pavan, S/o SivaramPrasad, R/o Door No :3-9-1A Vittal Nagar,Chirala, Chirala Mandal,Prakasam District.
R4,) Nallamothu Nagamani,W/o Sivarama PrasadR/o Door No :3-9-1A Vittal Nagar, Chirala,ChiralaMandal,Prakasam District
.......Respondent/Defendent.

పై నెంబరు దావాలో వాది దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు I.A.No:39/2024/ I.A.No: 237/2023,I.A.No:40/2024/I.A.238/2023, I.A.239/2023/ O.S.No :156/2015 నెంబరు ప్రతివాదిపై రెస్పాండెంట్, ఐఏ నోటీసు శ్రీ కోర్ట్ వారు పంపించమనగా చాలాసార్లు దావా నోటీసులు పంపినాను మీరు అందుబాటులో ఉండి దావా నోటీసు తీసుకొనక రిటన్ పంపించు చున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయు చున్నది. కావున ఈ నెంబర్లో ప్రతివాది : 7-5-2024 న పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపరచుకొనవలెను. లేనియెడల మిమ్మల్ని exparty గా చేసి మీపరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 7-5-2024.

ఇట్లు
నల్లమోతు సుబ్బారావు,
అడ్వకేట్, బాపట్ల,
సెల్: **9866331763.**

ANNEXURE 47
FORMAT C-1 TO C8 AND CA
(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and Address of Candidate : **KONDRU KIRAN KUMAR, S/ODANAIAH, R/O.D.No.5-9-1/2,** Jayanthipeta, Perala, Chirala Municipality -523157.

Name of the Political Party : **INDEPENDENT**
(Independent candidates should write

Name of the Election : **Elections to house of people**
Name of the Constituency : **15-Bapatla Parliamentary constituency.**

I, Kondru Kiran Kumar, (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	VII Addl Dist and Sessions Judge Court Ongole SCSPL 51/2021	Cr.No.336/2019 II Town police Station 22-12-2019	Pending Trial	143,147,148,307, r/w 149 IPC, 3(2) 9va) SCST POA Act Kondru kiran and others alleged to have insulted the complain by abusing by caste name and assaulted him with iron rod on his head with intention of murdered him
2.	JC.C.No.139/2017 Addl. Jr. Civil Judge Court	143,452,427,323, 506, r/w 34 IPC 26-12-2018	Pending trial	143,452,427,323,506, r/w 34 IPC on 26.12.2018 at about 3.00 pm Dileep and 2 others beat the complainant with hands and legs after that when he was proceeding to Karamchedu another 15 members surrounded him and beat him with hands and legs

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd./- **KONDRU KIRAN KUMAR,**
PARLIAMENTARY CONTESTING CANDIDATE
15-BAPATLA PARLIAMENTARY CONSTITUENCY.

ఎన్నికల యుద్ధానికి సిద్ధం

- పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎన్నికల యుద్ధానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని, ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేస్తేనే విజయం సాధ్యమని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి , వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం కావాలని సూచించారు. ఏమరుపాటుతో ఏ చిన్న పొరపాటు జరిగినా ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు గడప గడపవకూ వెళ్లి వైసిపి ఐదేళ్ల పాలనలో జరిగిన మేలు గురించి చెప్పాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి దేవుళ్లు అని, కార్యకర్తల సేవలు మరువబోమని తెలిపారు. వైసిపి 2024 మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టీడీపీ హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వం ్రావు, యనమల మాధవి, ఎస్‌కె.సలీంబాషా, ఎస్‌కె. సుల్తాన్, షేక్ పటేల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండపి : జగనన్న సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందామని మంత్రి సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ తెలిపారు. కొండపి ఎస్‌సి కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నమూన బ్యాలెట్ గురించి వివరించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వైసిపి కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కోటిలింగయ్య, నాయకులు జి.మురళి, బొక్కిసం సుబ్బారావు, ఆరికట్ల హరినారాయణ, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మద్దిపాడులో టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : బిఎన్

ప్రజాశక్తి-చీమకుర్తి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని మంచికలపాడులో బాబు ష్యూరిటీ, భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయకుమార్ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా చలువాది సుబ్బారావు ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య,జి. రాఘవరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ళ గంగాధరరావు,ఎస్‌కె. అప్‌సాలేహా, ఎస్‌కె. రఫీ, వనిపెంట శ్రీనివాసులరెడ్డి, చలువాది శ్రీను, రామకృష్ణ, యానం వెంకటరావు, పొన్నపల్లి వెంకటరావు, పండుసింగ్ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని రాపర్ల యానాది సంఘానికి చెందిన యాకసిరి దుర్గయ్య ఆధ్వర్యంలో ఏకశిరి శ్రీను, కొమరగిరి ఏడుకొండలు, ఏకశిర సుబ్బారావు, పొట్లూరి శ్రీను, పొట్లూరు నరసింహ, ఏకుల నాగరాజు, ఏకుల చెంచయ్య టిడిపిలో చేరారు. రజక సంఘం నాయకుడు భీమవరపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అద్దంకి రత్తయ్య, అద్దంకి అంజయ్య టిడిపిలో చేరారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి పూల కొండయ్య, టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ , కోశాధికారి మెట్టు సుబ్బయ్య, నాయకులు గంగి రమణారెడ్డి, కోటు రాఘవరెడ్డి, ,మెట్టు శ్రీనివాసరావు, నున్న ఉమామహేశ్వరరావు, షేక్ పెదనాగూర్ పాల్గొన్నారు.

మద్దిపాడు : మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామానికి చెందిన రంకెల మల్లయ్య , మరికొందరు టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. విజయ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, తెలుగు రైతు అధ్యక్షులు రావి ఉమామహేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు అడ్డాల ఫణి, బూత్ కన్వీనర్ స్వయంపు శ్రీనివాసరావు, నాగన్నపాలెం సర్పంచి కాకర్ల విజయ్ కుమార్, కాకర్ల వాసు పాల్గొన్నారు

టిడిపితోనే వడ్డెర్లకు న్యాయం

రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపితోనే వడ్డెర్లకు న్యాయం జరుగుతుందని, చంద్రబాబుతోనే వారికి వడ్డెర్లకు సముచిత స్థానం సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. మండల పరిధిలోని మూలగుంటపాడులోని శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపంలో కొండేపి నియోజకవర్గం ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి వడ్డెర్లకి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కందుకూరు, కొండేపి నియోజకవర్గం నుంచి వడ్డెర్లు ఎక్కువ మంది హైదరాబాద్ వెళ్లి పనులు చేసుకుంటున్నారని. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లెపు రాఘవులు, టిడిపి రాష్ట్ర సాధికారిక అధ్యక్షుడు వెంకట్, కుంచాల ఏడుకొండలు, వేల్పుల సింగయ్య, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, మందలపు గాంధీ చౌదరి, చీమకుర్తి కష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామచర్ల సత్య

టిడిపిలో చేరిక

శింగరాయకొండ పంచాయతీ మూడో వార్డు మెంబర్ పాదర్తి కోటేశ్వరరావు టిడిపిలో చేరాడు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో ఆయన పార్టీలో చేరాడు. తొలుత వ్యాపారవేత్త కొత్తూరు శ్రీ రంగనాయకులు నివాసంలో ఆర్యవైశ్యలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి రామారావు, కోట శ్రీనివాసరావు, పద్మనాభుని సురేష్, చీమకుర్తి కష్ణ, సుదర్శి ప్రసాదరావు , భాస్కర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల గురించి ప్రస్తావనేదీ..? : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో కనిగిరిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, అవసరమైన మేరకు వైద్య సిబ్బంది నియమిస్తామని హామీ ఇచ్చారని, శుక్రవారం కనిగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆ ఊసే ఎత్తలేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనిగిరి ప్రాంత అభివద్ధి గురించి ఒక్క హామీ కూడా ఇవ్వలేదన్నారు. ఇటీవల నిర్వహిం చిన రా..కదరిరా సభలో కనిగిరి అభివద్ధిపై 5 ప్రధాన హామీలు ఇచ్చిన చంద్రబాబు కావాలా, కనిగిరి అభివద్ధిపై నోరు మెదపని జగన్ కావాలో ప్రజలే నిర్ణయి ంచుకోవాలన్నారు.గతంలో టిడిపి హయాంలో చంద్రబాబు కనిగిరికి ట్రిపుల్ ఐటిని తీసుకొచ్చినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం దాన్ని గాలి కొదిలేసినట్లు తెలిపారు. బహిరంగ సభలో ట్రిపుల్ ఐటి గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే కనిగిరి ప్రాంతంపై ఎంత ప్రేమ వుందో అర్ధమవుతుందన్నారు.రైల్వే లైన్ గురించి ఊసే లేదని, సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గురించి మాట్లాడలేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, మనోహరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

యువకుడు మృతి

ప్రజాశక్తి -కనిగిరి

బైకును కారు ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కంచర్ల వారిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వెలిగండ్ల మండలం పద్మాపురం గ్రామానికి చెందిన బి.రవి (22) మృతిచెందాడు. మృతుడు స్వగ్రామానికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతుండగా పామూరు నుంచి కనిగిరి వైపు వెళ్తున్న కారు ఢీకొనటంతో అక్కడికక్కడే మతి చెందడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

నాడు - నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్ బాబు తెలిపారు. కొత్తపట్నం హైస్కూల్‌లో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న అభివృద్ధి శుక్రంవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ రామ్మోహన్, హై స్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయకులుపాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

ఉపాధి కూలీలు రోజువారీ వేతనం రూ.300 వచ్చేలా ఇచ్చిన కొలతుల ప్రకారం పనిచేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి.అర్జునరావు తెలిపారు. మండల పరిధిలోని వెన్నూరు, ముప్పరం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్జున రావు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో కూలీలు ఉదయం ఆరు గంటల నుంచే పనులు చేయాలన్నారు. మస్టర్‌లో అవకతవకలకు పాల్పడితే సంబంధిత వ్యక్తిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పాలేటి వెంకటస్వామితో కలిసి హార్టికల్చర్ కింద సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయడానికి ముందుకొస్తే ఎన్‌ఆర్‌జిఎస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ మహాలక్ష్మి, ఎసి ప్రసాద్, టిఎలు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండయ్యకు నివాళి

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురం గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్‌డిసి డ్రైవర్ బోయిన మాలకొండయ్య గురువారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకుడు కదిరి బాబూరావు శుక్రవారం మాలకొండయ్య భౌతిక ాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మాల కొండయ్య అకాలమరణం బాధాకరమని తెలిపారు.

వాలంటీరుకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామ వాలంటీరు బొడ్డు సాయిరాం అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని ఉపాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి సాయిరాంను పరామర్శించారు. ఆరోగ్య విషయాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి వెంట దొడ్డవరప్పాడు సర్పంచి బెజవాడ రామ్మూర్తి, వైసిపినాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సార్వత్రిక సమరం





ఆలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కొరకు టిడిపి, జనసేన కూటమికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. వేమూరు ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈపాటికే రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసుగు చెంది ఉన్నారని అన్నారు. అభివృద్ధి దూరమై, రాష్ట్రానికి రాజధాని లేక, నిరుద్యోగం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఉసా రాజేష్, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




ఎన్నికల ప్రచారంలో వైస్‌ఛైర్మన్ షేక్ ఇస్మాయిల్

వైసిపి గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని 17, 18 వార్డుల్లో వైసిపి ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి అన్న వెంకట రాంబాబుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం శుక్రవారం నిర్వహించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 18వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, 17 వార్డు ప్రెసిడెంట్ షైక్ మస్తాన్ వాలి, గుర్రం వెంకటేశ్వర్లు, 53వ బూత్ షేక్ ఆరిఫ్ ఖాన్, 52 బూత్ షేక్ యూసఫ్, షేక్ సల్మాన్, షేక్ కరీముల్లా, షేక్ రాససూల్, షేక్ మున్నర్, షేక్ హబ్బేబ్ పాల్గొన్నారు.



ప్రచారంలో వృద్ధురాలితో నరేంద్ర వర్మ

మండుటెండలో నరేంద్ర వర్మ ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

టీడీపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పట్టణంలోని 1, 2, 3వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మండే ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజల్లో కెళ్లి టిడిపి పథకాలను వివరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. టిడిపికి ఓటు వేసి ఎంఎల్ఎగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

మాజీ కౌన్సిలర్ పిచ్చయ్య మృతి

ప్రజాశక్తి - మార్కాపురం

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గాడిదల పిచ్చయ్య గౌడ్ (90) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన 30వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆయన అంత్యక్రియలు శనివారం నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

సూపర్ సిక్స్‌తో పేదలకు సంక్షేమం

ప్రజాశక్తి - పంగులూరు

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఆర్థిక బరోసా ఇస్తాయని టిడిపి ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. మండలంలోని ముప్ప వరం, కొండమూరు, కొండ మంజులూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఎంఎల్ఎగా గొట్టిపాటి రవికుమార్‌ను, ఎంపిగా తనను గెలిపించాలని కృష్ణ ప్రసాద్ కోరారు. ఐదేళ్ల వైసిపి పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని అన్నారు. దళితులు, బీసీలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. చంద్రబాబు విజన్ గల నాయకుడని అన్నారు. సంపద సృష్టికర్తని చెప్పారు. టిడిపి పాలన స్వర్ణ యుగం లాంటిదని అన్నారు. ఆ పరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటేయాలని కోరారు.



ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్

జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, ఎస్‌సిసెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, దాసరి హనుమంతరావు గౌడ్, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు (చిన్న), టిడిపి మండల మాజీ కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన పఠాన్ రాజేష్

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ మైనారిటి విభాగం జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్ శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేనన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కార్యాలయంలో రాజేష్ టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ టిడిపికి మద్దతు ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల ఎంఎల్ఎగా నరేంద్ర వర్మ, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చందోలుకు చెందిన నిజాం,



నరేంద్ర వర్మతో ముస్లిం మైనారిటీ నాయకులు

మీరా, మీరా సాహెబ్, ఇమామ్ సాహెబ్, దిలీప్, పీరాసాహెబ్, ముస్తఫా పాల్గొన్నారు.

అనగాని సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని గుడికాయలంక నుండి 20 కుటుంబాలు ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ సమక్షంలో టిడిపిలో శుక్రవారం చేరారు. ఎంఎల్ఎ వారికి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి పాలనలో పంచాయతీల్లో అభివృద్ధి నిలిచిపోయిందని అన్నారు. టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో గుడికాయలంక గ్రామానికి చెందిన పరిశా రాజు, మోర్ల రమేష్, కేసన రత్నరాజు, పేరం గోపి, కేసన శివయ్య, మాజీ సర్పంచ్ యరగళ్ళ శ్రీనివాసరావు, మాజీ



టిడిపిలో చేరిన వాళ్లతో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ఎంపీటీసీ యరగళ్ళ వీరయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మవద్దు

ప్రజాశక్తి - వేమూరు

అలవి కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గతంలో లాగా మోసం చేసేందుకు టిడిపి అధినేత చంద్ర బాబు పూనుకున్నారని, ఆయన మాటలు నమ్మవద్దని వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అన్నారు. అమృత లూరు మండలం కూచిపూడి గ్రామంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆస్తులు



వైసీపీ అభ్యర్థి అశోక్ బాబు

లాక్కునే ప్రయత్నం చేస్తు న్నట్లుగా చంద్రబాబు ఆరోపించడం సరైనది కాదన్నారు. అబద్ధపు వాగ్దానాలతో ముందుకు వస్తున్న చంద్రబాబు మాటలను ఏ ఒక్కరు నమ్మవద్దని అన్నారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డితోనే మేలు జరుగుతుందన్న విషయాన్ని గుర్తుతెరిగి ప్రజలంతా రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో ఇండియా వేదికదే విజయం

ప్రజాశక్తి - రేపల్లె

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా వేదిక దేశంలో అధికారం చేపడుతుందని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారం చేపడితే సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుందని అన్నారు. మోడీ హయాంలో నిత్యవసర సరుకులు పెరగడంతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యలపై అధిక భారాలు మోపెరన్నారు. దేశ ప్రజల భవిష్యత్తు కోసమే ఇండియా వేదిక ఏర్పడిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించాలని కోరారు.



లలిత్‌సాగర్ సమక్షంలో టిడిపిలో పలువురు చేరిక

సాగర్ సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని ముండ్లమూరు పంచాయతీలోని వేంపాడు గ్రామానికి చెందిన సోమేపల్లి సుబ్బారావు అతని బంధువులు 15కుటుంబాలు దర్శి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ భర్త కడియాల లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఎస్సీ కాలనీకి చెందిన ఐదు కుటుంబాలు, నాయుడుపాలెంకు చెందిన ఐదు కుటుంబాలు వేంపాడులో టిడిపిలో చేరారు. వేములలో 25కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లలిత సాగర్ మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్ఎగా అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముండ్లమూరు మాజీ సర్పంచ్ మెదరమెట్ల వెంకట్రావు, బేతపూడి బ్రహ్మేశ్వరరావు, గంగినేని శేషగిరిరావు, మేదరమెట్ల కొండలరావు, బోడపాటి వెంకట్రావు, బోడపాటి ధనవంతురావు, ముప్పాళ్ళ కోటేశ్వరరావు, నాయుడుపాలెం గ్రామం నుండి అంజిరెడ్డి, వేముల మాజీ సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు మళ్లీ రావాలి

ప్రజాశక్తి - బాపట్ల

యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం చంద్రబాబు మళ్లీ రావాలనే కార్యక్రమాన్ని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రారంభించారు. నిరుద్యోగ యువత, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతేనని అన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించి యువశక్తిని అద్భుత మేథాశక్తిగా దేశానికి అందించడమే చంద్రబాబు ప్రధాన లక్ష్యంమని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి శివశ్రీలక్ష్మిజ్యోతి

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి నల్లగొర్ల శివశ్రీలక్ష్మి జ్యోతి యాదవ్ అన్నారు. మండలంలోని బొబ్బేపల్లిలో పిసిసి కార్యదర్శి పేరం ప్రభాకర్, సీపీఎం జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావుతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్‌ను బలపర్చాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ, వృద్దులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ ఇస్తామని అన్నారు. ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం క్రింద ఏడాదికి రూ.లక్ష అందిస్తామని తెలిపారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.400 వర్తింప చేస్తామని అన్నారు. పర్చూరు ఎంఎల్ఎగా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ మౌలా, సీపిఎం నాయకులు ఎనికపాటి రాంబాబు, షేక్ సనావుల్లా, షేక్ గని పాల్గొన్నారు.



సార్వత్రిక సమరం



పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

పేదల సంక్షేమమే తన ధ్యేయమని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జముకులేదిన్నె, తాళ్లూరు మండలం బొద్దికూరపాడు, చింతలపాలెం గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే వాలంటీరు వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలందరికీ మేలు కలుగుతుందన్నారు. వాలంటీరు వ్యవస్థను రద్దు చేసే కుట్రతో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని చంద్రబాబు అడ్డుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు వాలంటీరు వ్యవస్థ కావాలని చెబుతున్నట్లు తెలిపారు. పింఛను నగదు బ్యాంకు ఖాతాల్లో వేయడం వల్ల వద్ధులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తన తల్లి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వెంకాయమ్మ బొద్దికూరపాడు గ్రామంలో



ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

పుట్టిందన్నారు. తనకు దర్శిలో ఓటు ఉందన్నారు. నరసరావుపేట నుంచి వచ్చిన వారు తాము లోకల్ అని చెప్పటం సరికాదన్నారు. గత 20 సంవత్సరాలుగా తన తండ్రి, తన కుటుంబం దర్శి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత గ్రామ సర్పంచి సత్యనారాయణ, మాజీ సర్పంచి గోరంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శివప్రసాద్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. బొద్ధికూరపాడులో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందినికి ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బొద్ధికూరపాడుపాడు ప్రజలు ఏ అవసరం వచ్చినా తాను అన్ని విధాలు అండగా ఉండి ఆదుకుంటానన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. శివప్రసాద్‌రెడ్డి వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, తాళ్లూరు జడ్‌పిటిసి మార వెంకటరెడ్డి, నాయకులు పులి బ్రహ్మారెడ్డి, కష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట కుటుంబ సభ్యులు

మాగుంట కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని విద్యానగర్‌లో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని, టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని గెలిపించాలని మాగుంట కుటుంబ సభ్యులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మాగుంట కుటుంబ సభ్యులు సుప్రియరెడ్డి, అర్చనరెడ్డి మైధిలిరెడ్డి, సహనారెడ్డి, నాయకులు నేలపాటి బాలశంకర్‌బాబు, చిగురుపాటి శేషగిరి, ముళ్ళపూడి సత్యనారాయణ, మోరుబోయిన యోగానంద్, చల్లా శ్రీనివాసరావు, రవి వర్మ, అంబటి శ్రీను, గుదే వెంకటేశ్వర్లు, సన్నెబోయినమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే.. అభివృద్ధి : మేరుగ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నారని తెలిపారు. సంక్షేమం-అభివద్ధి సమానంగా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నాగులుప్పలపాడులో ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా నాగులుప్పలపాడు,ఓబన్నపాలెం, మాచవరం, రాపర్ల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నాగార్జున

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, లిడ్ క్యాంపు డైరెక్టర్ కంచర్ల సుధాకర్ , నలమలపు కష్ణారెడ్డి, ఎఎంసి ఛైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, నాయకులు పి. శ్రీమన్నారాయణ, ఇనగంటి పిచ్చిరెడ్డి, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, పెనుబోతు రంగారావు,ప్రసన్న, రమణారెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు కె.విజయకుమార్, పి.చెన్నకేశవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపితోనే సమన్యాయం : అన్నా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వైసిపితోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని వైసిపి మార్కాపురం నియోజక వర్గ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు తెలిపారు. మండలంలోని కొనకన మిట్ల, నాగరాజుకుంట, మునగపాడు, వెలిగండ్ల, బచ్చులకూర పాడు పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదిస్తే మార్కాపురం నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపుతానని తెలిపారు. సంక్షేమ పథకాలు అంది మంచి జరిగిందంటేనే తనకు ఓటు వేయాలని కోరారు. ఎఐఐసి రాష్ట్ర ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ చుక్కల భూములకు పట్టాలు, అసైన్మెంట్ భూములు అమ్ముకునేలా చట్టం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. తనకు ఓటు వేయకపోతే చస్తానని ఓ పెద్ద మనిషి చెబుతున్నాడని, చనిపోయే వారికి ఓటు వేయడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా అన్నా వెంకటరాంబాబును, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోరబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ జడ్‌పిటిసి, మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచులు పార్లపల్లి సిద్ధావి, మెట్టు రవణమ్మ, రేగడపల్లి సింగిల్ విండోఅధ్యక్షుడు కామసాని వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్దవెంకటరెడ్డి, నాయకులు ఉడుముల గురవారెడ్డి, పునుగోటి కొండారెడ్డి, సిగినం కొండయ్య, యక్కంటి తిరుపతిరెడ్డి, మెట్టు అల్లురిరెడ్డి, పునుగొటి అంజిరెడ్డి, తిరుపతిరెడ్డి, ఎస్‌సి విభాగం రాష్ట్ర కార్యదర్శి మంచికల చిన్నకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



టిడిపిలో చేరిన వారితో దామచర్ల సత్య

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొన్నలూరు

వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పానలలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. గతంలో టిడిపి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నలూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు, వెల్లటూరు గ్రామానికి చెందిన పది కుటుంబాల వారు, కె. అగ్రహారం గ్రామానికి చెందిన వారు ఐదు కుటుంబాల వారు టిడిపిలో చేరారు. దామచర్ల సత్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు కర్నా కోటిరెడ్డి, పల్లపోతు ప్రసాదు, పల్లపోతు రమేష్, మండల ప్రసాదు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపితోనే రైతుల సంక్షేమం : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

టిడిపితోనే రైతుల సంక్షేమం సాధ్యమని టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని అబ్బాయిపాలెం, నడింపల్లి, కొత్తూరు, వెంకటాచలంపల్లి, చలివేంద్ర తానా చింతల, తిమ్మాయిపాలెం, దేవవరం, కట్టుబడి వారిపాలెం, శేషంవారి పాలెం పోతవరం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివద్ధి చెందుతుందన్నారు. పేదలందరికీ సమన్యాయం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించాలన్నారు. జనసేన దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గరికపాటి వెంకట్ గొట్టిపాటి లక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



కూలీలతో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గొట్టిపాటి లక్ష్మిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. కడియాల లలిత సాగర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఇరుగుల పోలిరెడ్డి, సుబ్బయ్య, ఏడుకొండలు, చిన్నయ్య, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శింగరాయకొండ మండలం బింగినపల్లి పంచాయతీలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత హనుమాన్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బింగినపల్లిలో గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివద్ధి గురించి వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నాయకులు చీమకుర్తి కృష్ణ, కూనపురెడ్డి సుబ్బారావు, పులి వీరప్రసాదు, పులి మాలకొండయ్య, సన్నెబోయిన మాలకొండయ్య, రోశిరెడ్డి, మించాల బ్రాహ్మయ్య, బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త బాలకోటయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

కొండయ్యకు సంపూర్ణ మద్దతు

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్రావు


ప్రజాశక్తి-చీరాల

బీసీలను అణగదొక్కుతూ పేరుకు మంత్రి పదవులు ఇచ్చి వారి సమస్యలు తెలిపేందుకు వెళితే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అన్నారు. చీరాల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ విషయంపై శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో చీరాల ఎప్పుడూ ప్రత్యేకమే అన్నారు.



అభివాదం చేస్తున్న బిసి సంఘం నాయకులు

చీరాలలో విచ్చలవిడిగా ఇసుక, గంజాయి, అక్రమ మద్యం, రేషన్ మాఫియా దళారులు చెలరేగుతూ పాలకుల అండతో దందాలు కొనసాగిస్తుంటే వారి ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు. ప్రజలు టిడిపిపై నమ్మకంతో 2019లో ఓట్లు వేసి గెలిపిస్తే గెలిచాక పార్టీ మారి వైసీపీలోకి వెళ్లిన చరిత్ర చీరాలలో కనిపిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా ఇద్దరు వ్యక్తులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అనంతరం కొండయ్యకు ఆ సంఘం కండువా కప్పి ఐకమత్యాన్ని చాటుతూ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి, రాష్ట్ర నాయకులు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎరిక్షన్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న కార్యకర్తలు

70 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపిలోకి వలసలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం పెద్దారవీడు మండలం గొబ్బూరుకు చెందిన 60 వైసీపీ కుటుంబాల వారు, అలాగే పెద్దదోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామానికి చెందిన 10 వైసీపీ కుటుంబాల వారు యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటిదాకా పని చేసిన నేతలు కేవలం మాటలు చెప్పారే తప్ప వాటిని ఆచరణలో పెట్టలేదన్నారు. టిడిపిని గెలిపిస్తే నియోజకవర్గంలో శాశ్వతమైన పనులు చేపడతానని చెప్పారు. జరుగనున్న ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాల కన్వీనర్లు మెట్టు శ్రీనివాసరెడ్డి, ఏరువ మల్లికార్జునరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, కొండా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు సమక్షంలో యర్రగొండపాలెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పుల్లలచెరువు మండలం సుద్దకురవ తండాకు చెందిన 20 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అజితారావు మాట్లాడుతూ ఇప్పటి వరకు పాలించిన టిడిపి, వైసీపీ నాయకులు కేవలం వాళ్ల కార్యకర్తలు లబ్ధి పొందటానికే పని చేశారు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంగా ఏర్పడినా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గంలో ప్రతి సమస్య తెలిసిన తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రువ్వల శ్రీను, బాలకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సూరి, సిపిఎం నాయకులు డికెఎం రఫీ, దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

60 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలో తెల్లగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు సమక్షంలో తెల్లగట్ల గ్రామంలో 60 కుటుంబాలు వైసిపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారిని ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, సిపిఎం నాయకులు రఫీ, తిరుపతిరెడ్డి, కందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ సుదర్శన్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని అన్నారు. పోలీసులు భద్రత కల్పిస్తారనే ఆలోచన ప్రజల్లో కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు అంతరాయం కల్పించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

30 కుటుంబాలు వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో పెద్దారవీడు మండలం గొబ్బూరు సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ, మద్దివేముల మాజీ సర్పంచ్ రావూరి సుబ్బారావుల ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి, జనసేన పార్టీలను వీడి 30 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.

2.పెద్దారవీడు.3.

పెద్దారవీడు: పెద్దారవీడు మండలంలోని పెద్దారవీడు గ్రామంలోని 13 మంది వాలంటీరీలు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఎంపిడిఒ రాజ్‌కుమార్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు.

చీదెళ్లకు దాసరి ప్రతిభా అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలేనికి చెందిన డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు అత్యున్నతమైన దాసరి ప్రతిభా అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శుక్రవారం సినీ నటులు జేడీ చక్రవర్తి, మాదాల రవి, సుమన్, కొత్త వెంకటేశ్వర్లు, సాయి కుమార్ చేతుల మీదుగా అవార్డు కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో దాసరి ప్రతిభా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక సేవా రంగాలతో పాటు కళారంగ అభివృద్ధికి సైతం కృషి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చీదెళ్ల మల్లికార్జున, ఇమ్మడిశెట్టి భాస్కర్, తడికమళ్ల సతీష్, యక్కలి ప్రసాద్, చీదెళ్ల ప్రవీణ్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

అతుల్ కుమార్ అంజన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతికి స్థానిక సిపిఐ నాయకులు శుక్రవారం యర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ అనేక సంవత్సరాలు ఏఐఎస్ఎఫ్ ఉద్యమంలో పని చేశారన్నారు. అనేక సంవత్సరాలుగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఇటీవల జరిగిన ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. సీపీఐ నాయకులు బీసీహెచ్ చెన్నయ్య, కెవి కృష్ణగౌడ్, బాణాల రామయ్య, వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, వేగినాటి గంగయ్య, వెంకటరెడ్డి, మేడబలిమిచెన్నకేశవులు, గోరంట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర (పిటిజి చెంచు) పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి మూడో తరగతిలో చెంచు విద్యార్థులకు 75 సీట్లు, ఎస్సీ 2, బీసీ 2, ఓసీ 1 ఖాళీ ఉన్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ రవిబాబు శుక్రవారం తెలిపారు. అలాగే నాలుగో తరగతిలో 42, ఐదో తరగతిలో 48, ఆరో తరగతిలో 55, ఏడో తరగతిలో 48, ఎనిమిదో తరగతిలో 22, తొమ్మిదో తరగతిలో 22, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చెంచు కులానికి చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

గురుకుల జూనియర్ కళాశాలలో..

యర్రగొండపాలెంలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సీఈసీ గ్రూపులలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవిబాబు శుక్రవారం తెలిపారు. పదో తరగతి పాసైన గిరిజన, గిరిజనేతర విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కంభం పట్టణంలోని రజక సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన గురకా వెంకటేశ్వర్లు, తాళ్లపల్లె శ్రీనివాసులు, వనపర్తి వెంకటాచలం, ఆరపాటి సుబ్బారాయుడు, చలపతిరావు, వనపర్తి వెంకట రమణ, నడిపి సుబ్బయ్య, వనపర్తి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-గిద్దలూరు

నగర పంచాయతీలోని ఏడో వార్డులో 3వ రోజు వైసిపి ప్రచారంలో భాగంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల గురించి తెలుపుతూ ఇలాంటివి మరెన్నో పథకాలు అమలు జరపాలంటే ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జునరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ప్రచార కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. నవరత్నాలను గురించి కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి వివరించారు. కార్యక్రమంలో వైసీపీ గిద్దలూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బండారు నిర్మలా దేవి, షేక్ అబ్దుల్లా, సుధాకం రెడ్డి, కాశిరెడ్డి, అద్దంకి జనార్ధన్, అంజి, కృష్ణ వేణి, జానకి, రంగనాయకులు పాల్గొన్నారు.

9 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరు సచివాలయంలో వాలంటీర్లుగా పనిచేస్తున్న 9 మంది శుక్రవారం రాజీనామా చేసారు.తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. గ్రామానికి చెందిన కే శివ ప్రసాద్ జి బ్రహ్మయ్య, పి అశోక్, ఏ వెంకటేష్, ఎం బ్రహ్మయ్య, టి పవన్ కుమార్, టి బ్రహ్మయ్య, జీ నాగభూషణం, కే అభినాష్ తమ రాజీనామా లేఖలను ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శకుంతలకు అందజేశారు.

రాచర్ల: రాచర్ల మండలం జె పుల్లలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న సంద్ర రాజశేఖర్ తన వాలంటీర్ పదవికి రాజీనామా చేశారు. శు క్రవారం తన రాజీనామా పత్రాన్ని రాచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో కార్యాలయ పర్య వేక్షణ అధికారి వెంకట్రామిరెడ్డికి సమర్పిం చారు. రాచర్ల మండలంలో రాజీనామా చేసిన మొదటి వాలంటీర్ రాజశేఖర్ కావటం విశేషమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

నాగార్జునరెడ్డికి గ్రామస్తుల మద్దతు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం కంచిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిని కలిసి తమ మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో నాగార్జునరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ



మద్దతు తెలుపుతున్న కంచిపల్లి గ్రామస్తులు

కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలిగండ్ల సంపత్ కుమార్ రెడ్డి, మహేష్‌రెడ్డి, గోటికే రవీంద్రరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తమ్ముడు చంద్రశేఖర్‌ను గెలిపించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: తమ్ముడు చంద్రశేఖర్ మంచివాడు. పేదల బాధలు తెలిసినవాడు. జగనన్న సైనికుడిగా యర్రగొండపాలెం వచ్చాడు. ఆదరించి గెలిపించాలని తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్ కోరారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలో తన తమ్ముడు తాటిపర్తి చంద్రశేఖర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అరుణాబాయి, హరిబాబు నాయక్, కెవి నారాయణ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో అన్నా అనూష

అనూష ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

ఆపదలో అందరికీ అండగా నిలబడేది అన్నా రాంబాబు మాత్రమేనని, అలాంటి మంచి మనిషిని ఎంఎల్‌ఏగా గెలిపించుకుంటే అందరూ బాగుంటారని ఆయన కోడలు అనూష పేర్కొన్నారు. పట్టణంలోని 32వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్‌ఏగా రాంబాబుతోపాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలిపించాలని కోరారు.

అభ్యర్థుల ప్రచార హోరు

మద్దతుదారుల పందేల జోరు

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్నికల పండుగ మరో 10 రోజుల్లో ముగియనుంది. ఒకవైపు ఎండలు ముదిరి వీస్తున్న వడగాలులు ప్రమాదాన్ని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవేం ఆటంకం కలిగించడం లేదు. ఉదయం 6 గంటల నుండి 11గంటల వరకు ప్రజాక్షేత్రంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామాల వారిగా అంతర్గత చర్చలు సాగిస్తున్నారు. ఆయా పార్టీల మద్దతుదారులను వ్యక్తిగతంగా కలిసి గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 11వరకు ప్రచారం సాగుతూనే ఉంది. గత నాలుగు విడతలుగా గెలుస్తూ వస్తున్న గొట్టిపాటి రవికుమార్ టిడిపి తరపున పోటీ చేస్తూ వైసిపి, కాంగ్రెస్ శ్రేణులతో పాటు మధ్యతరగతి వర్గంలోని కొంత మందితో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రతి ఎన్నికను మొదటి విడత ఎన్నికగా భావించి తనదైన శైలిలో క్యాంపెయిన్ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా సతీమణి ఝాన్సీ, కుమారుడు హర్షవర్ధన్, గొట్టిపాటి కమల కిషోర్‌తోపాటు అయా ప్రాంతాల్లోని స్థానిక నాయకులు సైతం స్వతంత్రంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తు న్నారు. వైసీపీ తరపున పోటీలో ఉన్న పానెం చిన్న హనిమిరెడ్డి ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేస్తున్నారు. స్థానికేతరుడైనప్పటికీ బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న వైసీపీ శ్రేణులు ఆయనకు సంపూర్ణ మద్దతు పలికి వెన్నింటి ఉన్నారు. పార్టీలో ఉన్న అంతర్గత అసమ్మతి పోరును, గ్రూపులను సరిదిద్దుకొని వేగంగా ప్రచారం చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా ప్రతి మండలానికి ఒకరు చొప్పున ఆయన కుటుంబ సభ్యులకు బాధ్యతలు అప్పగించి స్థానిక నాయకులతో మమేకమవుతూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఆయన సతీమణి ఆదిలక్ష్మి కూడా ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలనే నమ్ముకుని ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధిలో వెనుకబాటు, అధిక ధరలు, నిరుద్యోగం వంటి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు జనసేన, బిజెపి కూటమి మద్దతు భరోసాతో గొట్టిపాటి రవికుమార్ ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు సాగుతుండగా వారి మద్దత్తు దారులు బెట్టింగుల జోరు మొదలెట్టారు. ఇరు పార్టీల మద్దతుదారులు తమ అభ్యర్థుల గెలుపు మీద, మెజారిటీ మీద, ప్రభుత్వ గెలుపు ఓటముల మీద భారీ బెట్టింగులు నిర్వహిస్తున్నారు. టీ దుకాణాలు, హోటల్స్, జనావాసాలను కేంద్రాలుగా చేసుకొని బెట్టింగ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకటికి రెండు మొదలుకొని ఒకటికి ఐదు వరకు వివిధ కేటగిరీల్లో బెట్టింగులు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈపాటికే రూ.పదివేలు మొదలుకొని రూ.5లక్షల వరకు బెట్టింగ్ అగ్రిమెంట్లు రాసుకున్నట్లు జనంలో చర్చ జరుగుతుంది. ఎన్నికలు దగ్గర పడే కొద్ది ఈ రేషియో మరింత పెరిగే అవకాశం ఉందని ప్రచారం ఉంది. రూ.5 నుండి రూ.10కోట్ల వరకు నియోజవర్గం మొత్తం మీద బెట్టింగ్ జరిగే అవకాశం ఉన్నట్లు పలువురు చర్చిస్తున్నారు. పార్టీల ప్రమేయం లేకుండానే పలువురు వ్యాపార ధోరణిలో ఈ బెట్టింగ్‌లో పాల్గొంటున్నట్లు చర్చ నడుస్తోంది. ప్రధానంగా అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ మండలాల్లో ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రచారం ఉంది.

అక్రమాలపై సి-విజిల్ మోగించండి

వంద నిమిషాల్లో సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎన్నికలను సక్రమంగా, సజావుగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సి-విజిల్ యాప్‌ను బాధ్యత కలిగిన పౌరులందరు ఉపయోగించవచ్చు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం చెబుతుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని రాజకీయ పార్టీలు, అధికారులు దుర్వినియోగం చేసే అక్రమాలపై ప్రతి ఒక్కరు ఫిర్యాదు చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు.

సివిజిల్ ఎలా ఉపయోగించాలి

పౌరులు ఎక్కడైనా తమ కళ్ల ముందు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని భావిస్తే ఆ దృశ్యాన్ని తమ చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారా ఫోటో లేదా రెండు నిమిషాల నిడివి ఉండేలా వీడియో చిత్రీకరించాలి. ఉదాహరణకు ఓటర్లను బెదిరించడం, డబ్బు, మద్యం, వస్తువుల పంపిణి, అనుమతి లేకుండా పోస్టర్లు వేయడం, రాజకీయ నాయకుల వ్యక్తి గత దూషణలు, రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా ప్రచారం చేయడం వంటి ఫిర్యాదులను మీ మొబైల్‌లో సి-విజిల్ యాప్‌ని డౌన్ లోడ్ చేసుకొని వెంటనే మీరు ఇవ్వదలచుకున్న ఫిర్యాదును యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అందులో అక్రమాలపై



సి విజిల్ లోగో

రెండువ్యాఖ్యలు రాసే అవకాశం ఉంటుంది. అప్ లోడ్ చేసే సమయంలో ఫోన్‌లో జిపిఎస్ సిస్టంను ఆన్‌లో ఉంచుకోవాలి. మీ ఫిర్యాదు వెంటనే జిల్లా కేంద్రంలోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌కి చేరుతుంది. ఫిర్యాదు ఎక్కడ నుండి వచ్చిందనే సమాచారం సిబ్బందికి ముందే తెలుస్తుంది కాబట్టి వెంటనే ఆ ప్రాంతంలోని ఫ్లైయింగ్ సిబ్బందికి సమాచారం అందిస్తారు. వెంటనే వారు అక్కడకి చేరుకొని ఘటనపై కేసు నమోదు చేస్తారు. ఈ మొత్తం వివరాలను ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం నేషనల్ గ్రీవెన్స్ పోర్టల్‌కి నివేదిస్తారు. వంద నిమిషాల్లో అధికారులు తీసుకున్న చర్యలను వివరిస్తూ అప్ లోడ్ చేసిన వ్యక్తి ఫోన్‌కు సందేశం పంపిస్తారు. పౌరుడి వివరాలను సైతం ఎన్నికల కమిషన్ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా కేంద్ర ఎన్నికల సంఘం కల్పిస్తున్న ఈ సివిజిల్ యాప్‌ను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పెద్దవరం, కొలగానివారిపాలెం, ధూళిపూడి, కారింకివారిపాలెం, అద్దంకివారిపాలెం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో వైసిపి శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి డాక్టర్ ఈఊరు గణేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎంఎల్‌ఏగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోపిదేవి రాజీవ్



ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి

బాబు, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమట బాలాజీ, సర్పంచులు చందోలు దేవదాసు, చింతల పవన్ కుమార్, నిజాంపట్నం కోటేశ్వరావు, ఎంపీటీసీ క్కా బాపనయ్య పాల్గొన్నారు.

సొసైటీ స్థలానికి ఫినిషింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి సంబంధించిన అద్దేపల్లి మునుసుబ్ బజార్లో గోడౌను స్థలంకు ఎట్టకేలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 1962 లో దాతలు ఇచ్చిన ఈ స్థలంలో



ఆక్రమిత స్థలానికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్

అప్పట్లో గోడౌన్ నిర్మించారు. శిథిలావస్థకు చేరుకోవడంతో పిఎసిఎస్ అధికారులు పట్టించుకోకపోవడంతో అధికార పార్టీ నేతల కన్ను పడింది. ఈ స్థలం తమదేనంటూ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గోడౌన్ పగలకొట్టి ఆ స్థలాన్ని ఆక్రమించారు. దీనికిగాను ముస్లింల మదర్సా నిర్మాణాన్ని చేపడుతున్నట్లుగా నమ్మబలికి ప్రజాప్రతినిధుల ద్వారా స్థలన్ని ఆక్రమించి అక్రమ కట్టడం కూడా ప్రారంభించారు. ఈ స్థలం సొసైటీకి సంబంధించినదేనని, అక్రమదారులు చొరబడ్డారంటూ వాస్తవ కథనాలను ప్రజాశక్తి వరుసగా ప్రచురించింది. ఈ కథనాలతో స్పందించిన సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపారు. ఈ క్రమంలో సమీపంలో న్యాయవాది రెహమాన్ లోకాయుక్త కోర్టును ఆశ్రయించారు. లోకాయుక్త కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాశక్తిలో వస్తున్న కథనాలను జోడించి వేసిన ఈ పిటిషన్‌ను పరిశీలించిన కోర్టు విచారణకు సంబంధిత డిఎస్పి సుబ్బారెడ్డి నియమించింది. మార్చి 13న ఆక్రమిత స్థలాన్ని డిఎస్‌పి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ స్థలం సొసైటీకి సంబంధించినదేనని, దీనిని ఎవరు ఆక్రమించిన శిక్షార్హులౌతారని వ్యాఖ్యానించారు. తక్షణమే ఈ స్థలానికి పెన్సింగ్ ఏర్పాటు చేసి సొసైటీ అధికారులు స్వాధీన పరుచుకోవాలని సూచించారు. 50 రోజుల తర్వాత ఎట్టకేలకు అధికారులు ఫినిషింగ్ ఏర్పాటుకు సిద్ధపడ్డారు. గురు, శుక్రవారాల్లో పెన్సిల్ నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ స్థలం సొసైటీకి సంబంధించినదని బోర్డు ఏర్పాటు చేశారు. ప్రజాశక్తి దినపత్రిక, న్యాయవాది రెహమాన్‌ను ఆ ప్రాంతవాసులు అభినందించారు. అక్రమ కట్టడాన్ని కూడా పూర్తిగా తొలగిస్తాయని సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బారావు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భటప్రోలు

కాంగ్రెస్ అభ్యర్థి బూరగ సుబ్బారావు మండలంలోని ఓలేరు పంచాయతీ తూర్పు పాలెంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సిపిఎం, సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు. పేద ప్రజలకు అండగా



ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బారావు

ఉంటూ ఉండేది ఇండియా వేదిక పార్టీలేనని అన్నారు. మహిళలు, యువకులు ప్రచారం అనుసరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, జి నాగరాజు, సిపిఐ నాయకులు బాలాజీ, బి శ్రీనివాసరావు, నాగాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు, నిజాంపట్నం ఏడుకొండలు పాల్గొన్నారు.

డ్రైనేజీలో మృత శిశువు

ప్రజాశక్తి - అద్దంకి

గుర్తుతెలియని శిశువు మృతదేహం దర్శి రోడ్డులోని మూడం తస్తుల భవనం సమీపంలో డ్రైనేజీలో లభ్యమైంది. చుట్టుపక్క ప్రాంతాలవారు డ్రైనేజీలో శిశువు మృత దేహాన్ని



శిశువు మృతదేహం

కుక్కలు పీక్కుతినే సమయంలో గుర్తించి ఆ మృతదేహాన్ని అక్కడి నుంచి బయటికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. అప్పటికే శిశువు మృతదేహాన్ని బయటకు తరలించినట్లు గుర్తించి పోలీసులు మిన్న కుండిపోయారు. అసలు ఈ శిశువు మృతదేహం ఎక్కడి నుంచి వచ్చింది? లేదా వేరే వారు తీసుకొచ్చి ఇక్కడ పడవేశారా అనే విషయం తెలుసుకోవాల్సి ఉంది. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా అక్కడ కూడా ఈ శిశువు మృతదేహ ఆనవాళ్లుకనిపించ లేదు. కుక్కలు మృతదేహాన్ని పీకు తినే సమయంలో ఆ ప్రాంతంలో విద్యుత్ పోయినట్లుగా స్థానికులు తెలిపారు.

నందిగంను గెలిపించండి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని ఇంటిలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగ అధ్యక్షులు గెడ్డం బాపిరాజు కోరారు. పట్టణంలోని కోన ఛాంబర్‌లో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. సమావేశంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మట్టా విద్యార్థి, మంజీర గళం ఎండి పెనుముచ్చు శేఖర్, యరసాని శ్యాం ప్రసాద్, పింగళి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక శివాని బ్యూటీ పార్లర్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా కోట్ల బజారులోని బ్యూటీ పార్లర్ కార్యాలయంలో వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం శుక్రవారం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బిబి, ఫౌండర్ గోరంట్ల శివకుమారి, చెరుకూరి కన్యాకుమారి, పద్మావతి, సంధ్య పాల్గొన్నారు.

ఎస్‌సిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా సురేష్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని పెసరలంక గ్రామానికి చెందిన యన్నం సురేష్ నిమతులయ్యారు. విజయవాడ ఎస్సీఆర్‌పిఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రమేష్ నుండి నియామక పత్రం అందుకున్నారు. దళితుల సమస్యలపై పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీఅర్పిఎస్ సభ్యులు కంభం సురేష్, కనపర్తి వినోద్, సుదర్శన్, రత్నకుమార్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎంపి సురేష్

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని చింతపల్లిపాడు, యన మదల, యద్దనపూడి, అనంతవరం, సూర వరపుపల్లి గ్రామాల్లో వైసిపి ఎంపి అభ్యర్థి నందిగం సురేష్, ఎంఎల్‌ఎ అభ్యర్థి యడం బాలాజీ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లా వెంకటరావు, యనమదల సర్పంచ్, రావూరి వేణు, రావి రవి, మండవ శ్రీను, రామ కృష్ణ, సూరవరపుపల్లి సర్పంచ్ వెంకటప్పయ్య, ఒ శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కోన వెంకట్

జగన్‌తోనే పథకాలన్నీ నేరుగా ఇంటికి..

సినీ రచయిత కోన వెంకట్

ప్రజాశక్తి-బాపట్ల

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికి రావాలంటే ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ కోరారు. ఎమ్మెల్యేగా కోన రఘుపతిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం కర్లపాలెం మండలం ఏట్రవారిపాలెం గ్రామంలో కోన వెంకట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెంకట్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నది జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. గడిచిన ఐదేళ్ళలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అమలు చేసి చూపించారన్నారు. రానున్న కాలంలో మరింత తగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేర్చడానికి పక్క ప్రణాళికతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఆ మేనిఫెస్టో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. బాపట్ల అన్ని రంగాల్లో అభివద్ధి చేయాలంటే శాసనసభ్యులు కోన రఘుపతి వల్లే సాధ్యమన్నారు. ఉపాధి అవకాశాలు పెరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, ఎంపీగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు అనంతరం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో ఎంపీపీ వనజ, సర్పంచ్ అంకమ్మ, మాజీ జడ్పిటిసి శివారెడ్డి, పేరాల సురేష్, వైసిపి నాయకులు పిట్టు వెంకన్న, రేడంకా రెడ్డి, అయ్యప్ప రెడ్డి, శివారెడ్డి, బెనర్జీ మనోహర్, ఇస్సాకు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించుకుందాం..

చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

వైసీపీ అరాచక పాలనను సాగనంపి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5,6,11, వార్డులతో పాటు పేరాల జెండా చెట్టు, శివాలయం పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలికారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో వైసిపి విఫలమైందని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు, యువకులు, రైతులు, నిరుద్యోగులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించే కరపత్రాలు అందజేశారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపీగా కృష్ణ ప్రసాదును గెలిపించాలని కోరారు. అదే విధంగా గవిని నారాయణ, చిప్పలపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో



ప్రచారం చేస్తున్న ఎంఎం కొండయ్య

గవినివారిపాలెం గ్రామస్తులు 15 కుటుంబాలు చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గవినివారిపాలెం పెర్ల సాంబశివరావు, మల్లవరపు పెద్ద అంకన్న, నక్కల సుబ్రహ్మణ్యం వాకా కృష్ణ, పాండు, ఇసాకు, శివాజీ, దుర్గయ్య పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ..

భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్

ప్రజాశక్తి-చీరాల

దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ తాలిబన్‌లుగా వ్యవహరిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్ అన్నారు. శుక్రవారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఉటూకురి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారత్ బచావో బృందం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్, సీతామాలక్ష్మి మాట్లాడుతూ బిజెపి



మాట్లాడుతున్న భారత్ బచావో నాయకులు

ప్రభుత్వం ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతూ, హత్యలు చేయిస్తూ ప్రజలును భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, నవజ్యోతి, రత్నాశ్రీ, భాస్కర రావు, కోట వేంకటేశ్వరరెడ్డి, సీనియర్ సిటిజన్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే..

కూటమి మేనిఫెస్టో లక్ష్యం

పర్చూరు అభ్యర్థి ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా తెలుగుదేశం-జనసేన-బిజెపి మేనిఫెస్టో రూపకల్పన చేసిందని కూటమి పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తిమ్మరాజుపాలెం నుంచి 20 కుటుంబాలు, వలపర్ల నుంచి 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క యువకుడికీ ఉద్యోగం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భతి కల్పిస్తామన్నారు. బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న



ఏలూరిని కలిసిన కృష్ణారావు

అన్ని అంశాలను అమలు చేస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ రూ.4 వేలు చేసి.. ఏప్రిల్ నుండే అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేయడం కోసం కూటమి ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించిందన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షల బీమా అందిస్తామన్నారు. జేబ్రాండ్స్ మద్యాన్ని రాష్ట్రంలో నిలిపివేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని తెలిపారు. రాష్ట్ర అభివద్ధి కోసం ప్రతి ఒక్కరూ టిడిపిని బలపరచాలని కోరారు.

ఏలూరిని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పర్చూరు నియోజకవర్గానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావు శుక్రవారం ఏలూరి సాంబశివరావును ఇసుక దర్శిలోని అయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కష్ణారావుని ఏలూరి అభినందించారు.



ఆత్మీయ సమావేశంలో నాగలక్ష్మి

ఒంగోలు అభివృద్ధిపై చిత్తశుద్ధేదీ.?

కాంగ్రెస్ అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అధికారంలో ఉన్న వైసీపీకి, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీలకు ఒంగోలు అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని ఇండియా వేదికకి చెందిన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియా కూటమి పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విభజించిన రాష్ట్ర అభివద్ధిని నిర్లక్ష్యం చేయడంలో వైసిపి, టిడిపిల పాత్ర కీలకమన్నారు. ఇరు పార్టీలు కేంద్రంలో ఉన్న బిజెపిని ప్రశ్నించి రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడంలో విఫలమయ్యారన్నారు. మోడీ కాళ్లు మొక్కుతూ రాష్ట్ర వెనుకబాటు తనానికి కారకులు అయ్యారన్నారు. పోతురాజు కాలువను ఆధునీకరించడంలో ఇరు పార్టీలూ విఫలమయ్యాయన్నారు. శివారు కాలనీల అభివద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస మౌలిక వసతులు లేవన్నారు. కొత్తపట్నంకి తాగునీటి సమస్య వెంటాడుతూనే ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం కొత్తపట్నం మండల కార్యదర్శి స్వామి రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి..: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి అవకాశం వున్న మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చెయ్యడమే కాకుండా శాంతి భద్రతలను పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న, నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా గురించి, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100, 112 లేదా బాపట్ల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు గానీ, సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

అన్ని రంగాలలో

ఒంగోలును నెంబర్‌వన్ చేస్తా : దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నగరాన్ని అన్ని రంగాల్లో నెంబర్‌వన్‌గా నిలుపుతానని టిడిపి ఒంగోలు నియోజకవర్గ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన 21వ డివిజన్‌లో రోడ్ షో నిర్వహించారు. కార్య క్రమంలో బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీ నర్ యోగయ్య యాదవ్, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, శింగరాజు రాంబాబు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న దామచర్ల

బ్రాహ్మణులకు అండగా ఉంటా: దామచర్ల

బ్రాహ్మణులకు అన్నీ విధాల అండగా ఉంటానని ఒంగోలు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం శుక్రవారం గోల్డ్ మర్చంట్ అసోషియేషన్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌ను బ్రాహ్మణ సంఘం నాయకులు సన్మానించారు.

ప్రశాంత వాతావరణంలో

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి బాపట్ల జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నియమితులైన ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీ లతో ఢిల్లీ నుంచి భారత ఉప ఎన్నికల కమిషనర్ నితీష్ వియాస్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించేలా జిల్లా కలెక్టర్ అన్ని చర్యలు తీసుకున్నారని భారత ఉప ఎన్నికల కమిషనర్ కు పరిమళ సింగ్ వివరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై పలుమార్లు సమీక్షించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సూక్ష్మ పరిశీలకులను నియమించి, వారికి శిక్షణ ఇచ్చిన విషయాన్ని కమిషన్ దష్టికి తీసుకెళ్లారు. ఓటర్ల స్లిప్ ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతోందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దష్టి సారించి ఆ దిశగా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని ఈసీఐ కి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు మొదటి దశ శిక్షణ పూర్తయ్యిందని, ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారని చెప్పారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈసీఐ కి తెలిపారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ అనుసరించి ఓటర్ల తుది జాబితా విడుదల చేశామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలోనే పోలింగ్ యంత్రాల రెండో దశ ర్యాండమైజేషన్ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్ల కు స్లిప్పుల పంపిణీ జరుగుతోందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 68శాతం వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తున్నామని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ఇప్పటివరకు రూ.4.87కోట్ల విలువ చేసే మద్యం, ఆభరణాలు, బహుమతులు, ప్రలోభ పెట్టే నగదు తదితరమైనవాటిని సీజ్ చేశామన్నారు. అల్లర్లు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో మరింత బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఎన్నికల పోలీస్ పరిశీలకులు కెప్టెన్ అయ్యప్ప, వ్యయ పరిశీలకులు అరుణ్ కుమార్, స్వప్నిల్ సహేబ్ రావు, కనహయ్య పద్దార్ తదితరులు పాల్గొన్నారు.